# జాతిపితకు ఘన నివాళి

నెల్లూరు(క్రైమ్): జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని నగరంలోని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రంక్‌రోడ్డులోని గాంధీ విగ్రహం, పలు ప్రాంతాల్లో ఆయన చిత్రపటాలకు నివాళులర్పించారు.

➡ జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎస్పీ కృష్ణకాంత్ నివాళులర్పించారు. ఆర్ఐ రాజారావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఏపీ పోలీస్ అధికారుల సంఘ జిల్లా అధ్యక్షుడు మద్దిపాటి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): నగరంలోని డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వక్తృత్వ, క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపల్ గిరి, విశ్రాంత ప్రిన్సిపల్ ప్రసాద్, సుమ, కృష్ణకృతిక తదితరులు పాల్గొన్నారు.

➡ డీకేడబ్ల్యూ జూనియర్ కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపర్చి మొక్కలు నాటారు. అనంతరం స్వభావ్ స్వచ్ఛత.. సంస్కార్ స్వచ్ఛత నినాదంతో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఆర్ఐఓ శ్రీనివాసులు, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కొండయ్య అధ్యాపకులు చంద్రకళ, శ్రీదేవి, పూర్ణ, చంద్రకుమారి, కృష్ణతులసి, వెంకటేశ్వర్లు, శ్రీధర్, శివయ్య, విజయలక్ష్మి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

➡ మాగుంటలేఅవుట్లోని విశ్వసాయి జూనియర్ కళాశాలలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కళాశాల చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

➡ నగరంలోని విద్యాశాఖ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. డీఈఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (లీగల్): మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుందరయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని ఫ్రెండ్స్ వాకర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బిరదవోలు రామ్మోహన్‌రెడ్డి, నసీర్ అహ్మద్, కోశాధికారి శానంపూడి సుబ్బరాయుడు, ఎలక్ట్ గవర్నర్ బల రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): పొదలకూరు రోడ్డులోని జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ వాకర్స్ అధ్యక్షుడు మెట్టు సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఖాజామస్తాన్, చెంచయ్య, కృష్ణయ్య, రాజగోపాల్, రాణమ్మ, మేరీ, హరిసుధ తదితరులు పాల్గొన్నారు.

➡ పడారుపల్లిలోని దివ్యాంగులకాలనీలో గల ఆచార్య పీసీ రెడ్డి సమాజ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రాంతి మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి వెంకటలక్ష్మి, జేఎన్టీయూ ఫ్యాకల్టీ ఈదూరు గోపీనాథ్‌రెడ్డి, శారదమ్మ, కుసుమకుమారి, లతీఫ్ కుట్టి, శ్రీహరి, మేకల మధుసూదన్ యాదవ్, మమతారెడ్డి, హరనాథ్‌రెడ్డి, గోవిందరాజు సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(అర్బన్): దర్గామిట్టలోని ఎన్జీఓ భవన్‌లో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారుపల్లి వెంకటేశ్వర్లు, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు, అసోసియేట్ అధ్యక్షుడు ఆంజనేయవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణ, నేతలు మధు, రాజేంద్రప్రసాద్, పెంచలయ్య, సువర్ణ, మహిళా విభాగ రాష్ట్ర కో చైర్‌పర్సన్ స్వర్ణలత, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

➡ గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని నగరంలోని సర్వజన ఆస్పత్రిలో నిర్వహించారు. ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ గంగాధర్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నరేంద్ర, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ కళారాణి పాల్గొన్నారు.

నెల్లూరు(దర్గామిట్ట): నగరంలోని జెడ్పీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ నివాళులర్పించారు.

➡ కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో జేసీ కార్తీక్, డీఆర్వో లవన్న తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): డైకస్‌రోడ్డులో గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్ నివాళులర్పించారు. నేతలు అల్లావుద్దీన్, సురేష్‌బాబు, హుస్సేన్‌బాషా, రెహ్మాన్, హనీఫ్, రహమతుల్లా, మల్లికార్జునరెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

➡ ఇందిరాభవన్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు ర్యాలీని కాంగ్రెస్ నేతలు నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ జిల్లా ఇన్‌చార్జి మాగంటి గోపాల్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వెంకటనరసింహులు, శ్రీనివాసులురెడ్డి, అడ్వొకేట్ సంజయ్‌కుమార్, గణేష్, శ్రీనివాసులురెడ్డి, తిరుపతయ్య, కిషోర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సుబ్బారావు, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

➡ నగరంలోని విద్యుత్ భవన్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎస్పీడీసీఎల్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్, డీఈఈలు అశోక్, శ్రీనివాసరావు, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, పర్సనల్ ఆఫీసర్ సురేష్, అసిస్టెంట్ ఇంజినీర్లు లక్ష్మీనారాయణ, తిరుపతయ్య, జేఏఓలు బ్రహ్మయ్య, సుహాసిని పాల్గొన్నారు.

నెల్లూరు(బారకాసు): కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్యతేజ, కార్పొరేటర్ సత్తార్‌బాషా, మేనేజర్ ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

➡ సుబేదారుపేట సమీపంలోని మెప్మా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పీడీ రవీంద్ర, ఐబీ అంకయ్య, ఎల్‌హెచ్ సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్


బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో..


విశ్వసాయి కళాశాలలో..


జెడ్పీ ఉన్నత పాఠశాలలో..


ఎన్జీఓ భవన్‌లో..


జెడ్పీ కార్యాలయంలో..


విద్యుత్ భవన్‌లో..


కార్పొరేషన్ కార్యాలయంలో..

## క్లుప్తంగా

### కాకాణికి అభినందనల వెల్లువ



నెల్లూరు(బారకాసు): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన కాకాణి గోవర్ధన్‌రెడ్డికి పలువురు అభినందనలను తెలియజేశారు. డైకస్‌రోడ్డులోని ఆయన నివాసానికి భారీగా విచ్చేసి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలను అందజేశారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు కొత్తూరు విద్యార్థి


అఖిల్

ఇందుకూరుపేట : ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అండర్–14 విభాగంలో మండలంలోని కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కె.అఖిల్ ఎంపికైనట్లు హెచ్ఎం వి.మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన ఎంపికల్లో విద్యార్థి ప్రతిభ కనబరిచి జిల్లా జట్టులో స్థానం సాధించారని ఆయన చెప్పారు. ఎంపికైన విద్యార్థితో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు కె.అరోరాను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

### కృష్ణపట్నంలో కోస్టల్ క్లీనప్


తీరంలో చెత్తను ఏరివేస్తున్న మత్స్యకళాశాల విద్యార్థులు

ముత్తుకూరు : గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కృష్ణపట్నం సముద్ర తీరంలో బుధవారం కోస్టల్ క్లీనప్ నిర్వహించారు. ముత్తుకూరు మత్స్యకళాశాలకు చెందిన 120 మంది విద్యార్థులు పాల్గొని, తీరం పొడవునా పేరుకుపోయిన చెత్త కుప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ, బాపూజీ నిర్వచించిన పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

### సీహెచ్‌సీలో కంటి విభాగం మూత

- అపోలో కాంట్రాక్ట్ పూర్తి
- పేదలకు అందని కంటి పరీక్షలు


మూతపడిన సీహెచ్‌సీలోని కంటి విభాగం

పొదలకూరు : పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో కంటి విభాగం మూత పడింది. గత పదిరోజులుగా ఆప్తాలమిస్ట్ ఇక్కడకు రావడం లేదు. గత ప్రభుత్వంలో ఇక్కడి కంటి విభాగం చుట్టుపక్కల మండలాలకు చెందిన వేలాది మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు అందించింది. ఇందు కోసం అపోలో హాస్పిటల్ వారికి కాంట్రాక్ట్ అప్పగించారు. అయితే ప్రస్తుతం కాంట్రాక్ట్ సమయం పూర్తి కావడంతో సీహెచ్‌సీలో కంటి విభాగం తాత్కాలికంగా మూసివేశారు. ఫలితంగా ప్రతినిత్యం కంటి పరీక్షలు, అద్దాల కోసం వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు ఇక్కడ కంటి పరీక్షలు ఉచితంగా చేయించుకుని కంటి అద్దాలు పొందేవారు. ఇందు కోసం చేజర్ల, కలువాయి, సైదాపురం మండలాల నుంచి కూడా సీహెచ్‌సీకి వచ్చేవారు.

**టెండర్లు నిర్వహిస్తేనే..**

కంటి విభాగం తెరుచుకుని పేదలకు వైద్యం అందాలంటే ప్రభుత్వం టెండర్లను నిర్వహించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు అపోలో వారు కాంట్రాక్టు దక్కించుకుని కంటి అద్దాలు అందజేశారు. అయితే ప్రభుత్వం టెండర్లను నిర్వహించి తిరిగి కంటి విభాగాన్ని పునరుద్ధరించాలంటే సమయం పడుతుందంటున్నారు. ఎంత సమయం తీసుకుంటుందో స్పష్టత లేదంటున్నారు. ఈలోగా కంటి అద్దాలు అవసరమైన వారు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ విషయమై సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ యు.ప్రసాద్ మాట్లాడుతూ గతనెలలో అపోలో కాంట్రాక్టు పూర్తి కావడం వల్ల అద్దాల పంపిణీ నిలిచిపోయిందన్నారు. తిరిగి టెండర్లు నిర్వహించి థర్డ్‌పార్టీకి అప్పగిస్తే పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు.

### ఎక్సైజ్ సర్కిల్లో 17 మద్యం షాపులు

పొదలకూరు : పొదలకూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో నాలుగు మండలాలకు మొత్తం 17 మద్యం షా పులకు అనుమతి లభించినట్లు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. పొదలకూరు-6, సైదాపురం -4, చేజర్ల-3, రాపూరు-4 షాపులకు లాటరీ పద్ధతిలో లైసెన్సును మంజూరు చేసినట్లు తెలియజేశారు.

### ఘన సన్మానం



నెల్లూరు(క్రైమ్): ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సై రాంబాబును ఎస్పీ కృష్ణకాంత్ బుధవారం సత్కరించారు. కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. క్రమశిక్షణతో దీర్ఘకాలం విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందడాన్ని అభినందించారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ఐ రాజారావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, పోలీస్ అధికారుల సంఘ జిల్లా అధ్యక్షుడు మద్దిపాటి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

### వరద బాధితులకు చేయూత



నెల్లూరు(బృందావనం): గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని ఉద్దండరాయునిపాళెం వరద బాధితులకు నిత్యావసర సామగ్రి, వస్త్రాలను నెల్లూరు బాప్టిస్ట్ చర్చి డొనీహాల్ ఆధ్వర్యంలో అందజేశారు. బిషప్ శామ్యూల్, బాప్టిస్ట్ చర్చి డొనీహాల్ చైర్మన్ సురేంద్ర, కార్యదర్శి గుర్రం అరుణ్‌కుమార్, క్వైర్ డైరెక్టర్ బిల్లీ శ్యామ్‌సన్, వికాస్ పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మొక్కలు నాటుతున్న జేసీ కార్తీక్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని జేసీ, డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జి కార్తీక్ పేర్కొన్నారు. గాంధీబొమ్మ సమీపంలోని డీసీసీబీలో మొక్కలను బుధవారం నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలని కోరారు. డీసీసీబీ సీఈఓ శ్రీనివాసరావు, నాబార్డు డీడీఎం బాబు, తిరుపతయ్య, బ్యాంక్ జీఎం సరిత, డీజీఎం దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ



నెల్లూరు (టౌన్): ఏపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లను డీఈఓ రామారావు బుధవారం ఆవిష్కరించారు. నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి మాట్లాడారు. ఏపీటీఎఫ్‌ను స్థాపించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయనగరంలో విద్యా, వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలను ఈ నెల ఆరు నుంచి నిర్వహించనున్నామని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఏపీటీఎఫ్ బాధ్యులు రియాజ్, పిచ్చిబాబు, రాజశేఖర్, వెంకటేశ్వర్లురెడ్డి, రత్నయ్య, రామసుబ్బారెడ్డి, రవి, రామ్మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోటమిట్టలో స్వచ్ఛభారత్



నెల్లూరు(బారకాసు): గాంధీ జయంతిని పురస్కరించుకొని కోటమిట్టలోని పట్టణ ఆరోగ్య కేంద్ర ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పాత మున్సిపల్ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ప్రధాని పిలుపు మేరకు ఖాదీ దుస్తులను కొనుగోలు చేశారు. నేతలు శ్రీనివాస్‌యాదవ్, పెంచలయ్య, వెంకటేష్, శ్రీనివాసులు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు చీర, సారె అందజేత



నెల్లూరు(బృందావనం): శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని 108 గ్రామ దేవతల ఆలయాలకు చీర, సారె తదితరాలను బుధవారం సమర్పించారు. ఈ సందర్భంగా కాశీనాయన ఆశ్రమ నిర్వాహకుడు ధన్వి శ్రీనివాస్ మాట్లాడారు. క్రాంతినగర్‌లోని పోలేరమ్మ, రామ్‌నగర్‌లోని మాతా పరమేశ్వరి తదితర ఆలయాలకు వీటిని అందజేశామని పేర్కొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు కాకాణి వెంకటేష్, చెన్న కృష్ణయ్య, కుడుముల వెంకటేష్, సిద్ధూ, మహంకాళి వెంకటేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ నేతల ర్యాలీ



నెల్లూరు(వీఆర్సీసెంటర్): విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరసన ర్యాలీని ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ మాట్లాడారు. అక్కడి పరిశ్రమలో పనిచేస్తున్న నాలుగు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పరిశ్రమ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని గత ఎన్నికల సమయంలో టీడీపీ హామీ ఇచ్చిందని, అయితే ప్రస్తుతం ఉత్తుత్తి ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. పరిశ్రమ ప్రైవేట్‌పరం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఏఐఎఫ్టీయూ నేతలు సాగర్, యానాదయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, నెల్లూరు నగర, రూరల్ కార్యదర్శులు నాగేశ్వరరావు, కిన్నెరకుమార్, పెంచలనరసయ్య, సురేష్, సుధాకర్, రాంబాబు, శంకర్‌కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### మర్యాదపూర్వకంగా..

నెల్లూరు(బారకాసు): తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షుల సమావేశాన్ని పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ, పార్టీ విద్యా విభాగ రాష్ట్ర అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

### రాజరాజేశ్వరి ఆలయంలో ఏర్పాట్ల పరిశీలన



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి ఆలయంలో నిర్వహించనున్న శరన్నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట.. రాత్రి తొమ్మిది నుంచి పది వరకు వీఐపీలకు ప్రత్యేక దర్శన సమయాన్ని కేటాయించామని వివరించారు.

### 130 మందితో పటిష్ట బందోబస్తు


సిబ్బందికి సూచనలిస్తున్న శ్రీనివాసరెడ్డి

నెల్లూరు(క్రైమ్): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం ప్రారంభంకానున్న నేపథ్యంలో పోలీస్ శాఖ పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తోంది. దేవస్థానం వద్ద పోలీస్ కంట్రోల్ రూమ్‌తో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 130 మందితో బందోబస్తును ఏర్పాటు చేశారు. నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, ఏడుగురు ఎస్సైలు, 25 మంది ఏఎస్సై / హెచ్‌సీలు, 74 మంది కానిస్టేబుళ్లు, 20 మంది మహిళా కానిస్టేబుళ్లు బందోబస్తు విధుల్లో పాల్గొననున్నారు. సిబ్బందికి డీఎస్పీ దిశానిర్దేశం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని క్రైమ్ పార్టీలకు సూచించారు. దర్గామిట్ట, సంతపేట, వేదాయపాళెం ఇన్‌స్పెక్టర్లు రోశయ్య, మద్ది శ్రీనివాసరావు, కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా చర్చి వార్షికోత్సవం


బెన్హర్‌బాబును సత్కరిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): పొదలకూరు రోడ్డు నేతాజీ నగర్‌లోని యునైటెడ్ గుడ్‌న్యూస్ బాప్టిస్ట్ చర్చి వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. రైల్వేఫీడర్స్ రోడ్డులోని లోన్‌స్టార్ చర్చి పాస్టర్ బెన్హర్‌బాబును సత్కరించారు. క్వైర్ లీడర్ జాన్‌వెస్లీ ఆధ్వర్యంలో గీతాలను ఆలపించారు. సంఘకాపరి రెవరెండ్ రాజశేఖర్ దాసరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు మోహన్‌రావు, రమణరావు, ప్రేమ్‌రాజ్, శ్యామ్‌సన్, టోనీ, నరేంద్ర, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు పురస్కారాలు



నెల్లూరు(బృందావనం): రంగనాయకులపేటలోని పీఎమ్మార్ ఉన్నత పాఠశాలలో గాంధీ జయంతిని జాలీ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట సూర్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులకు రూ.20 వేల నగదు పురస్కారాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు స్టెల్లా, సభ్యులు చలువాది శరణ్‌కుమార్, మెంటా సునీల్, కొలిపాకుల వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, సూరిబాబు, సుకుమార్, విక్టర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఆర్థిక సాయం



నెల్లూరు(బృందావనం): సామాజిక సేవలో భాగంగా 70 మంది వృద్ధులకు ఆర్థిక సాయాన్ని నెల్లూరు ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్, పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. రంగనాయకులపేటలోని అసోసియేషన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు కొనగళ్ల శోభన్‌బాబు, ఉపాధ్యక్షుడు తిరివీధి కిషోర్‌కుమార్, కార్యదర్శి ఫణీంద్రకుమార్, కోశాధికారి సుబ్రహ్మణ్యం, చైర్మన్ ఐతా సుబ్బరాయుడు, సభ్యులు అమరా శివ, సతీష్, సురేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ ఎన్నిక




నెల్లూరు (టౌన్): రియాసత్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూటా) సమావేశాన్ని నగరంలోని సుంకు చెంగన్న మున్సిపల్ స్కూల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా జావీద్, కోశాధికారిగా అహ్మద్ నియమితులయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా జిలానీభాషా, గఫూర్‌ఖాన్ వ్యవహరించారు. ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఖాజామొహిద్దీన్, ఎంఈఓ – 2 అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వెంకటేశ్వరపురంలో కొలువైన వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలను గురువారం నుంచి ఈ నెల 12 వరకు నిర్వహించనున్నామని ఆలయ ప్రధానార్చకుడు, చైర్మన్ సాయిభరద్వాజ, నాగిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు తరలిరావాలని కోరారు.